# చెప్పుకోండి చూద్దాం!

- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.

1. **రైన్‌డీర్ సరస్సు** ఎక్కడ ఉన్నది?
2. **'బిట్వీన్ హోప్ అండ్ హిస్టరీ'** ను ఎవరు వ్రాసారు?
3. రెండు సమతల దర్పణాలను సమాంతరముగా ఒకదానికి ఎదురుగా ఇంకొకటి ఉండేటట్లు అమర్చి, వాటి మధ్య ఉంచిన వస్తువుకు ఎన్ని ప్రతిబింభములు ఏర్పడతాయి?
4. మన శరీరములో **థైరాయిడ్** గ్రంధి ఉపయోగములు ఏమిటి?
5. **'మెక్సికో'** దేశ రాజధాని ఏది?
6. మానవ శరీరములో సగటున ఎంత రక్తము ఉంటుంది?
7. ఒక మైలు ఎన్ని అంగుళములు సమానము?
8. 17 ఎలక్ట్రానులు కలిగిన మూలకము యొక్క సంకేతము ఏమిటి?
9. **చరకుడు** ఏ రంగంలో ప్రముఖుడు?
10. **'ఎపిగ్లాటిస్'** అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15**. మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra, 1620 Strecker Ridge Ct., Wildwood, MO 63011.**
**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## క్షిపణోత్తరులు

ఊహించని విధముగా ఎవరైనా ఒక సన్నివేశానికి గాని, సంభాషణలో గాని ప్రతిస్పందిస్తే ఎలా ఉంటుందంటే ...

1. ఒక విద్యార్థి 'ఇంటర్ నెట్' ను చూడడానికి 'డెస్క్‌టాప్ ఐకాన్' ఏర్పరచి, దానికి 'ఎంటర్ నెట్' అని పేరును ప్రతిపాదించాడు.
2. ఒకసారి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు ఒక గ్రామాన్ని సందర్శిస్తున్నారు. అప్పటి ఆయన వయస్సు 70 సంవత్సరముల పైనే. ఒక తుంటరి కుర్రాడు ప్రకాశం పంతులుగారిని ఉద్దేశించి "ఈ సంవత్సరము మీ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పే అవకాశము వచ్చింది. వచ్చే సంవత్సరము కూడా ఆభాగ్యము కలగాలని కోరుకుంటున్నాను" అన్నాడు. మరు నిమిషములో ఆయన "ఒరే అబ్బాయీ! వయసు చూస్తే ఇంకా మీసము మొలిచినట్లు లేదు. నీకంత కష్టమేమి వచ్చిందిరా?" అన్నారు. గతుక్కుమనడం ఆ తుంటరి వంతు అయింది.